నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 1 జూన్ 2024 | పేజీలు 9

## శ్రీవారి సేవలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా



వివరాలు 8లో

## సీట్లో ఒకరు... చక్కబెట్టుకునే పనిలో ఇంకొకరు..?





**గందర గోళం... అడ్డగోలు పనుల్లో నిమఘ్నం... ఏ ప్రభుత్వం వచ్చినా నేనే!**

**రెవెన్యూ అంటేనే హడలు పోయే పరిస్థితులుంటే ఇద్దరు తహసీల్దార్‌లు నువ్వా నేనా అన్నట్లు అనుమతులు ఎవరు ఇస్తున్నారో తెలియక అక్రమాల కు అడ్డే లేదన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. బదిలీ అయిన తహసీల్దార్ ఇప్పటికీ తహసీల్దార్ సీటు పక్కనే మరో సీటు వేయించుకుని నేనే తహ సీల్దార్ అంటూ పెత్తనం చెలాయిస్తుం డడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల సందర్భంగా బదిలీలు చోటు చేసుకున్న పరిస్థితు ల్లో చిల్లకూరుకు కడప నుంచి తహసీ ల్దార్‌ను నియమించారు. ఇక్కడున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్‌ను తిరుపతి పౌరసరఫరాల శాఖకు కేటాయించా రు. అయితే అక్కడ నుంచి ఎఆర్‌ఓగా నియమించి గూడూరు నియోజక వర్గం ఆర్‌ఓ (రిటర్నింగ్ అధికారి)కి కేటాయించారు.**

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు డివిజన్ పరిధిలోని చిల్లకూరు రెవెన్యూ లో ఇద్దరు తహసీల్దార్ల వ్యవహారం ఆ శాఖకే మింగుడు పడడంలేదన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి. బదిలీ అయినా ఇప్పటికీ ఆఅధికారి చిల్లకూరు రెవెన్యూ పరిధిలోని అన్ని సేవలకు తన డిజిటల్ సంతకంతోనే ధృవీకరణలు జారీ చేస్తు న్నా ఉన్నతాధికారులు చీమ కుట్టినట్లైనా ఉండడం లేదని దీని వెనుక మర్మమేమ ని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిల్లకూరు మండల పరిధిలో పలు గ్రామాల్లో అక్రమాలు ఈ అధికారి కేంద్ర బిందువుగా మారారన్న విమర్శ లు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే చిల్ల కూరు మండలంలో సెజ్ భూముల వ్యవహారం సంచలనం రేపి తహసీల్దార్ సమా పలువురు అధికారులు జైలుకు వెళ్లి వచ్చిన సంఘటనలు మరవక మునుపే అంతకు మించి అన్న విధంగా అక్రమాలు చేస్తున్నట్లు ఆరోపణలున్నా యి. ఆయన పేరుకు ఆర్‌ఓ పరిధిలో పనిచేయాల్సి ఉన్న చిల్లకూరు తహసీలా ్దర్ కార్యాయలంలోనే ఖుర్చీ వేసుకుని దర్జాగా తన పనులు చక్కబెట్టుకునే వ్యవ హారాలు నడుపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల ముందు చిల్లకూరు ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా నియమితులై ంది మొదలు వివాదస్పద గ్రామాల్లోని అడ్డగోలు పనులు చక్కబెట్టే పనులు మాత్రమే చేశారన్న ఆరోపణలు ఉన్నా యి. కొందరు వీఆర్‌ఓలను పెట్టుకుని అడ్డగోలు వ్యవహారాలు చక్కబెడుతున్న ట్లు విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ భూముల్లో లేఔట్లు వ్యవహారంలో అను మతులు మంజూరులోనూ చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తహసీల్దార్ కార్యాయలం ఎదుటనే వేసి న రెండు లేఔట్లలో పలు అక్రమాలు ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తినా ఏమీ ఎరగనట్లు చక్కబెట్టేసి వెనుకేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతోపాటు మండల పరిధిలోని కడివేడు రెవెన్యూ పరిధిలో ఎన్నో దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములకు రెక్కలు తొడిగి వివాదాలను రగిల్చారన్న విమ ర్శలు ఉన్నాయి. హక్కులు లేని వారికి హక్కులు లక్పించే విధంగా రికార్డులు తారుమారు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఓడూరు రెవె న్యూలోని దేవాదాయ శాఖ భూములకు ధృవీకరణలు జారీ చేసి తేనె తుట్టెను కదిల్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక మండలంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలై తే అంతే లేదని విమర్శలున్నాయి. గ్రావెల్ తోలాల్సిన వ్యాపారులు అయ్య గారిని కలిస్తే చాలు ఎంత.. ఎపుడు తోలుకున్నా అడిగే నాథుడే ఉండరని తెలుస్తోంది. గత వారం మండల పరిధిలోని పోర్టు

మిగతా 2లో

## జిల్లాలో కట్టు దిట్టం

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ విజయవంతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యం**

**కౌంటింగ్ రోజు శాంతిభద్రతల పరిరక్షణకు పట్టిష్టమైన భద్రత**

**ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో 3వేల మంది పోలీసు, కేంద్ర సాయుధ బలగాలు**

**జిల్లాలో సెక్షన్ 144 సీఆర్‌పీసీతో పాటు 30 పోలీస్‌యాక్ట్ అమలు**

**కౌంటింగ్ కేంద్రం వద్ద పరిసర ప్రాంతాలలో మూడంచెల భద్రత**

**కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి సవాళ్లు ఎదురైనా అధికమించడానికి పోలీస్ శాఖ సన్నద్ధం**

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** జూన్ 4వ తేదీన కౌంటింగ్ నేప థ్యంలో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ చేస్తూ ఎలా ంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ అనుసరిస్తున్న ప్రణాళికను ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు స్థానిక పోలీసు అతిథి గృహంలో శుక్రవారం విలేకరు ల సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు. ఎస్పీ మాట్లాడు తూ ఒకవైపు కౌంటింగ్ ప్రక్రి యను సజావుగా కొనసాగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ చేస్తూ మరోవైపు తిరుపతి తిరుమల



యాత్రికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తూ, ప్రత్యేక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామ న్నారు. కౌంటింగ్ కేంద్రం చుట్టూ లినో ఫ్లయింగ్ జోన్/ రెడ్ జోన్ గా ప్రకటించబడింది, కావున ఇక్కడ డ్రోన్ కెమెరాలు ఎగరవేయటం నిషిద్ధం. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లగిం చి డ్రోన్ కెమెరాలు ఎగరవేస్తే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు. ఎన్నికల కౌంటింగ్ జరుగు తున్న ప్రదేశమంతా పోలీసుల అధినంలో ఉంది. జిల్లాలో ఎవరైనా అల్లర్లు సృష్టించా లని ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యాత్మక ప్రాంతాలు/ గ్రామాలలో పోలీసు పికెట్లతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా పెంచామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులకు పైలట్, ఎస్కార్టు, షాడో పార్టీలను ఏర్పాటు చేసి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ, వారి ఇళ్ల వద్ద సిసి కెమెరాలను అమర్చడం ద్వారా 24/7 నిరంతర నిఘాఏర్పాటు చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కొరకు జిల్లా వ్యాప్తంగా 73మొబైల్ పార్టీలు 53ఎస్కార్ట్ టీంలను మోహరింపు. ప్రతి మండలకేంద్రంలో ఒక సీఆర్పిఎఫ్ సాయుధ

మిగతా 2లో

## 15 కిలోల గంజాయి పట్టివేత

గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి వద్ద అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్...

వివరాలు 5లో



## ఎగ్జిట్ పోల్స్‌పై సంయమనం పాటించాలి

**జిల్లాలో 144 సెక్షన్‌ను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు**

**జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ శనివారం వెలువడనున్న నేపథ్యంలో ప్రజలు సంయమనం పాటించాలని జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు తెలిపారు. ఏర్పాటు చేసన మీడియా సమావే శంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ వివరాలు వచ్చే సమయంలో ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, ఎన్నికల సమయాల్లో శాంతి భద్రతలు కాపాడడం చాలా ముఖ్యం, కావున ఎగ్జిట్ పోల్స్, కౌంటింగ్ పూర్తయ్యే వరకు కూడా రోడ్లపై ఎవరూ అవాంచిత సంఘటనలకు పాల్పన వద్దని కఠినంగా హెచ్చరించారు. శాంతి భద్రతలు పరిరక్షించ డం అనేది పోలీసుల బాధ్యత, ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలాన్నారు. జిల్లాలో 144సెక్షన్ అమలులో ఉంది. 144సెక్షన్ అనేది ప్రజల రక్షణ కోసం తీసుకున్న నిర్ణయం. ఈ సెక్షన్ ప్రకారం ఒకే చోట నలుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడదు. ఈ నియమాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతలపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు. ప్రజలు ఎగ్జిట్ పోల్స్ వచ్చిన తర్వాత రోడ్లపై తిరగడం వల్ల అనుచిత పరిస్థితులు నెలకొనే అవకాశముం ది. ఏదైనా అపోహలు లేదా ఎగ్జిట్‌పోల్స్ ఫలి తాల ఆధారంగా తీసుకు నే నిర్ణయాలు ప్రజలలో ఘర్షణలకు దారితీస్తా యి. శాంతి భద్రతలతో కూడిన సమాజం నిర్మా ణంలో ప్రజల భాగస్వా మ్యం ఎంతో కీలకం. అధికారులు 144సెక్షన్ అమలు లో కఠినంగా ఉండాలని నిర్ణయిం చారు. ఈ నిర్ణయం ప్రజల రక్షణ కోసం తీసుకున్నాం. 144సెక్షన్ ఉల్లంఘన జరిగితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలను మీడియా ద్వారా తెలుసు కోవా లని, సోషల్‌మీడియాలో వచ్చే అనధికారిక ఫలితాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశముంది. అందువల్ల సరిగ్గా నమ్మదగిన వార్తల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవడం సముచిత మన్నారు.



# జిల్లాలో కట్టు దిట్టం

(మొదటిపేజీ తరువాయి)

బలగాల ఒక టీం అందుబాటులో ఉంది. ఎక్కడ ఏమి జరిగినా నిమిషాల వ్యవధి లోనే ఘటనా స్థలానికి చేరుకునే విధంగా కార్యాచరణ. జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక ప్రాంతాలు/ గ్రామాలను, ట్రబుల్ మాంగర్లను గుర్తించాము, ఇప్పటికే 621 మందిని బైండోవర్ చేసాం.జిల్లా వ్యాప్తంగా ఆటోలకు మైక్లను అమర్చి కౌంటింగ్ సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే తీవ్రమైన చర్యలు తప్పవని ప్రజలకు హెచ్చరికలు ఇస్తున్నాం. చంద్రగిరి నియోజకవర్గంలో శాంతి భద్రతల పరి రక్షణకు ట్రైనీ దేవరాజ్ మనీష్ పాటిల్ ఆధ్వర్యంలో ఒక కంపెనీ కేంద్ర సాయుధ బలగాలతో ప్రత్యేక భద్రతా చర్యలు. అదేవిధంగా 142 మంది అత్యవసర అదనపు బలగాలు జిల్లా హెడ్ క్వార్టర్ వద్ద అందు బాటులో ఉన్నాయి. జిల్లా ప్రజలందరూ భావోద్వేగా లకు గురికాకుండా సమయంమనం పాటిస్తూ బాధ్య తాయుతంగా వ్యవహరించి శాంతి భద్రతల పరిరక్షణ చేయుటకు పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ సందర్భంగా తిరుపతి నగరంలో జూన్ 4వ తేదీన ట్రాఫిక్ దారిమళ్లింపు కార్యాచరణ వివరాలను వివరించారు. శ్రీవారి దర్శనార్థం వచ్చి వెళ్లే యాత్రి కులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేం దుకు తిరుపతి నగరంలో ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరిగింది. దయచేసి యాత్రికులు క్యాబ్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు ఈ విషయాన్ని గమనించి పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి. జూన్ 4, 2024న షెడ్యూల్ చేయబడిన సాధారణ ఎన్నికల కౌంటింగ్ రోజు కోసం 07 అసెంబ్లీ నియోజకవర్గా లకు సంబంధించిన (1) తిరుపతి, (2) చంద్రగిరి, (3) శ్రీకాళహస్తి, (4) వెంకటగిరి, (5) గూడూరు, (6) సూళ్లూరుపేట (7) సత్యవేడు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి, వాహనాలు వ్యక్తుల సజావుగా వెళ్లేందుకు వీలుగా సమగ్ర ట్రాఫిక్ నిర్వ హణ ప్రణాళికను ఏర్పాటు చేయడం జరిగింది. కౌంటింగ్ కేంద్రాల చుట్టూ వాహనాలు సజావుగా క్రమబద్ధంగా వెళ్లేందుకు కింది ట్రాఫిక్ ప్లాన్ను అమలు చేయడం చాలా జరుగుతుంది.శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలోని కౌంటింగ్ కేంద్రానికి వెళ్ళు అధికారులు, ఏజెంట్లందరూ తప్పనిసరిగా ఎంట్రీ పాస్తో పాటు ఐడి ప్రూఫ్ ఆధార్ కార్డ్ కలిగి ఉండాలి. కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవడానికి నియమించబడిన మార్గాలు: కౌంటింగ్ కేంద్రం వైపు వెళ్లే వాహనాల కోసం ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గాలలోనే వెళ్లాల్సి ఉంటుంది.. చంద్రగిరి, వెంకటగిరి, శ్రీకాళహస్తి, గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు నియోజకవర్గం: పోటీలో ఉన్న అభ్యర్థులు/జనరల్ ఏజెంట్లు/ఆర్ఓలు/ ఏఈఆర్ఓలు/ పరిశీలకులు తిరుపతిలోని రామానుజ పల్లి చెక్పోస్టు (ఉప్పరపల్లి ఆర్చ్), తుమ్మలగుంట క్రాస్, శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ కటాఫ్, శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ గేట్ నెం.2 ఆపై వారి వాహనాలను ప్రత్యేకంగా కేటాయించిన వారికి సంబంధించిన పార్కింగ్ స్థలాల వద్ద పార్క్ చేయాలి. చంద్రగిరి, వెంకటగిరి, శ్రీకాళహస్తి, గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గంలో కౌంటింగ్ ఏజెంట్లు మరియు కౌంటింగ్ సిబ్బంది ఎన్ హెచ్ -205 నుండి ఆర్ సి పురం జంక్షన్ అన్నమయ్య సర్కిల్ ఎంఆర్ పల్లి సర్కిల్ మీదుగా కొత్తగా ఏర్పడిన పొంగులేటి సీతమ్మ రోడ్డు ఎంట్రీ పాయింట్ ద్వారా వారి వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలలో నిలిపి, అక్కడి నుండి శ్రీ పద్మా వతి మహిళా యూనివర్సిటీ గేట్- 1 ద్వారా నడక మార్గం ద్వారా లోపలికి వెళ్లాలి. తిరుపతి అసెం బ్లీ నియో జక వర్గం పోటీలో ఉన్న అభ్యర్థు లు/ జనరల్



ఏజెంట్లు/ ఆర్ఓలు/ ఏఈఆర్ఓలు/ పరిశీలకులు వెంగమాంబ సర్కిల్, రాళ్లపల్లి విగ్రహం, శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ గేట్ నెం.2 మీదుగా తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీలోని కౌంటింగ్ కేంద్రానికి చేరుకుని, తమ వాహనాలను పార్కింగ్ స్థలాల్లో పార్క్ చేయాలి. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందిలి ఎం.ఆర్.పల్లి సర్కిల్ మీదుగా తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఉన్న కౌంటింగ్ కేంద్రానికి చేరుకుని, కొత్తగా ఏర్పాటు చేసిన పొంగులేటి సీతమ్మ రోడ్ ఎంట్రీ పాయింట్కు చేరుకుని, తమ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లో పార్క్ చేసి ఆపై వాహనాలను పార్కింగ్ చేయాలి. గేట్-1 ద్వారా నడక మార్గం ద్వారా లోపలికి వెళ్ళాలి. పార్కింగ్ స్థలాలు 03:లి ఇందులో 02 పార్కింగ్ స్థలాలు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి లోపల ఉన్నాయి. మరొక పార్కింగ్ స్థలం పొంగులేటి సీతమ్మ రోడ్డులో ఉన్నది.పోటీ అభ్యర్థులు జనరల్ ఏజెంట్లు, ఆర్ డి ఏ ఆర్ ఓ, ఇతర ఉన్నత అధికారుల వాహనాలను తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాల యంలో కేటాయించిన రెండు పార్కింగ్ స్థలాలలో పార్కింగ్ చేయాలి.డీఎస్పీ స్థాయి వరకు పోలీసు సిబ్బంది, ఎంఆర్వో స్థాయి వరకు రెవెన్యూ అధి కారుల వాహనాలు కౌంటింగ్ ఏజెంట్లు, పోలీస్ సిబ్బంది కూడా పొంగులేటి సీతమ్మ రోడ్ పార్కింగ్ ప్లేస్లో ఉంచాలి.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్పీ సరిత, అదనపు ఎస్పీలు వెంకట్రావు పరి పాలన, కులశేఖర్ శాంతిభద్రతలు, విమల కుమారి నేర విభాగం, డీఎస్పీలు వెంకటాద్రి ఎస్బి, రమణ కుమార్ తిరుపతి ట్రాఫిక్, ట్రైనీ డిఎస్పి సింధు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# సీట్లో ఒకరు .... చక్కబెట్టుకునే పనిలో ఇంకొకరు..?

(మొదటిపేజీ తరువాయి)

రహదారి నిర్మాణంలో భాగంగా గ్రావెల్ తరలిస్తున్న లారీలను నిలిపిన ఆర్డీఓ కార్యాలయ సిబ్బందికి విస్తు పోయే విషయాలు వెలుగు చూసాయిని తెల్సింది. మేఘా సంస్థ కలవకొండ, తిక్కవరం గ్రామాలకు చెందిన పేదల భూములను నామమాత్రపు ధరలకు తీసుకుని ఇష్టా రీతిన తవ్వకాలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ఆర్డీఓ విచారణకు ఆదేవించారు. తనిఖీకి వెళ్లిన సిబ్బందికి అక్కడ నిబంధనలు తుంగలో తొక్కి పేదల భూములను కొల్లగొట్టినట్లు గుర్తిం చి లారీలను సీజ్ చేశారు. అయితే మేఘ సిబ్బంది ఆర్డీఓ కార్యాలయ సిబ్బందికే చుక్కలు చూపుతూ గ్రావెల్ ఉన్న లారీలను సిబ్బందితో పాటు పక్కకు తీసుకెళ్లి ఖాళీ లారీలను అప్పగించడం.. తనిఖీలకు వచ్చిన ఆర్ఐ, సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడం విశేషం. అయితే ఆ సంస్థ తీసుకు వచ్చిన గ్రావెల్ తవ్వకాల ధృవీకరణ పత్రాలను చూసి వారే అవాక్కైనట్లు సమాచారం. ఇన్చార్జ్గా ఉన్నప్పటి రోజుల లో వెనుక తేదీలు వేసి అనుమతులు జారీ చేసినట్లు గుర్తించారు. ఇప్పటికీ ఈ అధికారి పేరుతోనే రెవెన్యూ సేవలు జరుగుతన్నా ఉన్న తాధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం వెనుక రాజికీ ప్రమేయం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికతోడు ఇప్పటికీ కార్యాయలంలో తహసీల్దార్ సీటు పక్కనే సీటు వేసుకుని కార్యాలయ సిబ్బందిని బెది రించుకుని అక్కమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఏపార్టీ విజయం సాధించినా ఇక్కడ తానే అధికారిగా ఉంటానని సిబ్బందిని బెదిరిస్తున్నట్లు తెల్సింది.

ప్రస్తుతం చిల్లకూరులో తహసీల్దార్గా పనిచేస్తున్న అధికారి సైతం నాకెందుకులే ఉండేది నాలుగు రోజులు ఫలితాల తర్వాత తాను ఎలాగు వెళ్లిపోతా ఇతనితో తనకెందుకు అన్న విధంగా వ్యవహరించడం అతనికి మరింత చులకనగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఇటీవల వెలుగు చూస్తున్న అక్రమాలు తనమెడకు ఎక్కడ చుట్టుకుంటాయోనన్న ఆందోళన సన్నిహితుల వద్ద వ్యక్తం చేస్తున్నట్లు తెల్సింది. దీనికితోడు అయ్యగారి దర్పం తనే కాకుండా తన కుటుంబ సభ్యులు వెలగబెడు తూ అందరినీ నోరుళ్లబెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. తాను తన కుటుంబ సభ్యులు అందరూ తహసీల్దార్ అన్న నేమ్ బోర్డులు పెట్టుకుని వాహనాల్లో టోల్గేట్లలో నగదు చెల్లించకుండానే తిరిగేస్తు న్నట్లు తెల్సింది. చిల్లకూరు మండలంలో జరగుతున్న ఈ అధికారి వ్యవహారశైలిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ఈయన వచ్చింది మొదలు మండలంలో చోటు చేసుకున్న భూ వ్యవహారాలు, ఇతర అక్రమాలపైనా సమగ్ర విచారణ చేస్తే మరిన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**రామచంద్రపురం, మేజర్న్యూస్:** రామచంద్రపురం మండలంలోని వెంకటరామపురం సమీపంలో గల సెవెన్హిల్స్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సి కె ఎస్ తేజ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ సైన్స్ అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష రాజు మాదిరాజు జ్యోతి ప్రజ లను చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ పొగాకు, ధూమపానం సేవించడం వలన వచ్చే వ్యాధులను గురించి వివ రించారు యువత పొగాకు, మత్తు పదార్థాలకు దూరం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ పొగాకు, ధూమపానం వలన కలిగే అన ర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, క్యాన్సర్ తదితర ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ముందుగానే తగిన జాగ్రత్తలను పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె, శరత్ కుమార్, బోధన, బోధనేతరం సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.



# టాస్క్ఫోర్స్ ఏఓ రవిశంకర్ పదవీ విరమణ



**తిరుపతి క్రైమ్, మేజర్న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఎఎస్టీఎఫ్) అక్కౌంట్స్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఎన్. రవిశంకర్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. దాదాపు రెండేళ్లుగా టాస్క్ ఫోర్సులో పని చేస్తున్నా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న డీఎస్పీ చెంచుబాబు మాట్లాడుతూ రవిశంకర్ సేవలను కొనియాడా రు. టాస్క్ ఫోర్సుకు అవసరమైన నిధులు సేకరించడంతో పాటు, వాటిని సక్రమంగా వినియోగించి మంచి పేరును తెచ్చుకున్నారని అన్నారు. శేష జీవితం ఆయన ఆనందంగా గడపాలని ఆకాక్షించారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ ఆయనకు అభినందనలు తెలిపారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది రవిశంకర్ను పూలమాలలు, మెమెంటోలతో గౌరవించారు. రవిశంకర్ మాట్లాడుతూ తనకు అన్ని విధాల సహకరించిన టాస్క్ ఫోర్సు అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఎఫ్ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ లు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక గిరింపేట నందు గల దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం టీడీపీ జన సేన, బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులచే అమ్మవారి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## నైనేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం గోపిశెట్టి పంచాయతీలో వెలసిన నేనే నైనరమ్మ ఆలయంలో శుక్రవారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భారీ మెజార్టీతో గెలవాలని ఆలయలో తెలియజేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ నాయకుడు రాజా గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేపచెట్టుకు రావిచెట్టుకు పెళ్ళి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

మండలంలోని చారాల పంచా యతీ జంగాలపల్లిలో రావి వేప చెట్టులకు ఘనంగా కళ్యాణోత్స వాన్ని నిర్వహించారు గ్రామానికి చెందిన రవి ఆధ్వర్యంలో వేద పండితుడు ఆనందాచార్యులచే పలు కార్యక్రమాలు నిర్వహించారు నాగ ´దేవతలకు పంచామృతాభిషేకం అర్చన రావి వేపచెట్టులకు కళ్యా ణోత్సవం శాశ్వతంగా నిర్వహిం చారు. సంతాన ప్రాప్తి, వంశ వృద్ధితోపాటు లోకం సుభిక్షంగా ఉంటుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## టీడీపీ కార్యకర్తకు గురజాల పరామర్శ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మే 13వ తేదీన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున వైసీపీ అల్లరి మూకల దాడిలో తీవ్రంగా గాయపడిన 15వ డివిజన్ అధ్యక్షుడు రామినేని రామును ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పరామర్శించారు. ఈ మేరకు శుక్రవారం ప్రశాంత్ నగర్ లోని ఆయన నివాసానికి చేరుకుని ఆత్మీయంగా పలకరించారు. వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓటమి భయం తోనే వైసీపీ నేతలు దాడులకు తెగబడ్డారని మండిపడ్డారు. టిడిపి కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ది చెబుతామని అన్నారు. టీడీపీ అధికారం లోకి రావడం తథ్యమని స్పష్టం చేశారు. రాము కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఈశ్వర బాబు, వెంకటేష్ యాదవ్, నూగల మదు బాబు, కోడి బాబు, దేగల రమేష్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ మోసగాడు అరెస్టు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఒకగ్రామానికి చెందిన మైనర్ బాలికను బుటకపల్లికి చెందిన వెంకటయ్య కుమారుడు ఆనంద్ ప్రేమిస్తు న్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి, ఇప్పుడు మీ కులము వేరు, మా కులము వేరు నిన్ను పెళ్లి చేసుకోను, మా అమ్మానాన్నలు చూసిన అమ్మా యిని పెళ్లి చేసుకుంటాను అని, నువ్వు ఏమైనా చేసుకుని చచ్చిపో అని ఆత్మహత్యకు ప్రేరేపించగా, మైనర్ బాలిక ఇంటిలోనే ఆత్మ హత్యకు ప్రయత్నించినది. ప్రస్తు తం ఆర్యోగ్య కొంచెం కుదుట పడటంతో బాలిక తండ్రి పిర్యాదు మేరకు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తుండగా బుటకపల్లికి చెందిన ఆనంద్ దాదేపల్లి బస్టాప్ వద్ద ఉన్నట్లుగా గుర్తించి ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తన సిబ్బంది చాక చక్యంగా పట్టుకొని, చిత్తూరు కోర్టులో హాజరు పరచడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# కూటమి గెలుపుతో రాష్ట్రానికి స్వర్ణయుగం

**- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయం**

**- గాండ్ల, తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో ఎన్డీఏ కూటమి విజయ దుందుభి మోగించడం ఖాయమని పత్రికా ముఖంగా తెలిపారు. ఈ యొక్క వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజున ప్రజా వేదిక కూల్చివేతతో మొదలుకొని ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎటువంటి పురోగతి కనబడలేదని అధికార పార్టీ ఎన్ని కుయు క్తులు పన్నినా కూటమి విజయాన్ని ఎవ్వరూ కూడా అడ్డుకోలేరన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజ్ఞతతో అలోచించి ఓటు వేసిన ప్రతీ ఒక్కరికీ ధన్య వాదాలు తెలుపుతూ జూన్ 4న విడుదల కాబోయే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన మిత్ర పక్షాల కూటమి 130 నుంచి 140 దాకా అసెంబ్లీ స్థానాలు, 18 నుంచి 22 పార్లమెంటు స్థానాలు కైవసం చేసుకుం టుందని మళ్ళీ 4వ సారి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమణస్వీకారం చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం స్వర్ణ యుగం వైపు అడుగులు వేస్తుందని అలాగే శ్రీ కాళహస్తి ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బలపరిచిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి 25 వేల పై చిలుకు మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.



# ఎగ్జిట్ పోల్స్‌పై సంయమనం పాటిద్దాం

**- ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎగ్జిట్‌పోల్స్‌పై సంయమనం పాటించాలని ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శనివారం పలు సంస్థలు నిర్వహించిన సర్వేల ఆధారంగా ఎగ్జిట్ పోల్స్‌ను వెల్లడించనున్నారు. ఈ క్రమంలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ పలితాలన్ని కూటమికి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# రినెక్స్ టెక్నాలజీస్‌కు 41 మంది ఎంపిక

**- విజయ విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ బహుళ జాతి సంస్థ అయిన రెనిక్స్ టెక్నాలజిన్ ప్రయివేట్ లిమిటెడ్ వారు శుక్రవారం నగరం లోని స్థానిక మిట్టూరు నందు గల "విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల" నందు నిర్వహించిన ప్రాంగణ ఎంపిక యొక్క తుది ఫలితాలలో తమ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 41 మంది ఎంపికయినట్లు ఆ సంస్థ అధినేత డా.ఎం.తేజోమూర్తి తెలిపారు. ఈ ఎంపికలు గ్రూపు డిస్కషన్ అండ్ వర్జనల్స్ రౌండ్ ప్రక్రియల ద్వారా నిర్వహించారని, ఎంపికయిన విద్యార్థులకు రూ.5.20,000 వార్షిక వేతనంగా అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ ఎంపికతో కలిపి 2023, 2024 విద్యా సంవత్సరానికి వివిధ బహుళజాతి కంపెనీలలో మొత్తం 424 మంది ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఎంపికయిన విద్యార్థిని విద్యార్థుల ను అధ్యాపక బృందం అభినందించారు.





## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో శ్రీవారి దర్శనం

### - బీజేపీ నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అమిత్ షా తిరుమల శ్రీవారి దర్శనం సందర్భంగా ఆయనతో పాటు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరా స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం అమిత్‌షా మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో భారతీయ జనతా పార్టీ యొక్క మిత్రపక్షాలైన ఎన్డీఏ కూటమి 400 ఎంపీ సీట్లతో దేశంలో, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 120 ఎమ్మెల్యే సీట్లు ఎన్డీఏ కూటమి విజయం సాధించి అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పడుతుందని తెలిపారు.

## జిల్లాలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై విచారణ

### - చిత్తూరు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రైవేట్ కాలేజీలు కాన్వెంట్లపై స్పెషల్ టీం తో ఎంక్వైరీ చేయించి చర్యలు తీసుకుంటామని ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు తెలిపారు. శ్రీకాళహస్తి విద్యాశాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ కమిషనర్. జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఆయా మండలాల్లోని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలను ఆయా మండల విద్యాశాఖ అధికారులు. ఒక ప్రధాన ఉపాధ్యాయులతో కలిసి ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు సందర్శించి, ఆ పాఠశాలకున్న గుర్తింపు, ఆ పాఠశాలలో ఎన్నో తరగతులు వరకు నిర్వహించే అనుమతులు ఉన్నాయో ఆయా పత్రాలను పరిశీలించి, అదేవిధంగా అడ్మిషన్లు చేసుకునేటప్పుడు ఏ క్లాసులకు ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారు వివరాలను సూచిక బోర్డులలో ఉన్నాయో లేదో పరిశీలించే విధంగా కార్యాచరణ చేపడతామని, అనుమతులు లేని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై ఉన్నత అధికారులకు నివేదికలు పంపించి, వాటిపై తగ విధమైన కార్యాచరణ చేపడతామని తెలియజేశారు.

## శాంతి భద్రతలకు విగాదం కలిగిస్తే చర్యలు తప్పవు

### - గూడూరు డిఎస్‌పి సూర్య నారాయణ రెడ్డి

**వాకాడు. మేజర్‌న్యూస్:** శాంతి భద్రతలకు విగాదం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా గూడూరు డిఎస్పి సూర్య నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం వాకాడు మండలంలోని దుగ్గరాజు పట్నం, కొండూరు పాలెం, జెమిని కొత్తపాలెం, తూపిలి పాలెం గ్రామాలలో డి.ఎస్.పి తో పాటు వాకాడు సీఐ హరికృష్ణ,ఎస్సై పవన్ కుమార్ లు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గొడవలను పెంచుకోకుండా తమ పని తాము చేసుకుని జీవనోపాధి మెరుగుపరచుకోవాలన్నారు., అదే విధంగా చట్టాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో గానీ, జాతర సమయంలో గాని, జరగబోయే ఎన్నికల కౌంటింగ్ సమయంలో గానీ గొడవలు పెంచుకో రాదని తెలియజేశారు, గ్రామాల్లో శాంతి భద్రతలును ఉల్లంఘించిన, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వాకాడు పోలీస్ స్టేషన్ ఆయన సందర్శించారు.



# కౌంటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిద్దాం

### - జూన్ 4వ తేదీన కౌంటింగ్ పక్రియలో అందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలి
### - తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్

**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు - 2024 ప్రక్రియలో భాగంగా జూన్ 4వ తేదీన నిర్వహించే ఎన్నికల ఓట్ల లెక్కింపునకు విధులు కేటాయించబడిన సిబ్బంది అందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిబ్బందికి శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ జూన్ 4 వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలు- 2024 ఓట్ల లెక్కింపులో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా జరిగేందుకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.



వివిధ విధులు నిర్వహించేందుకు ప్రత్యేకంగా టీమ్లు ఏర్పాటు చేశామని అన్నారు. వారందరూ వారి విధులను నిబద్ధతతో నిర్వహించాలని అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో పార్లమెంటు, అసెంబ్లీకి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నిర్దేశిత సమయం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని అన్నారు. విధులు కేటాయించబడిన వారందరూ ఉదయం ఆరు గంట లకే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రాంగణంలోకి వాహనాల అనుమతి ఉండదని కౌంటింగ్ విధులు కేటాయించిన అందరికీ మెయిన్ గేటు నుంచి కౌంటింగ్ సెంటర్ వరకు బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భద్రత చర్యల్లో భాగంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. కౌంటింగ్ లో పాల్గొనే ప్రతి ఒక్క సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల కౌంటింగ్ ఏజెంట్లకి కూడా కచ్చితంగా గుర్తింపు కార్డులు ఉండాలని అన్నారు. కౌంటింగ్ విధులు కేటాయించిన సిబ్బందికి త్రాగునీరు, భోజన సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఫలితాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా తెలియజేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక భద్రతా దళాలు ఉంటాయని తెలిపారు. అందరూ పారదర్శకంగా, జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఎన్నికల ట్రైనింగ్ ఆఫీసర్ చంద్రమౌళి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, ఆర్.ఓ .సేతిమాధవ్, ఈ డి.టి. జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శుక్రవారం పూజ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవటకుంట మహాభారతం ఆలయంలోని శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల సన్నిధిలో శుక్రవారం పూజ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు దేవతామూర్తులకు అభిషేక, పూజ, కైంకర్యాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

## తొట్టంబేడులో అవాంఛనీయ సంఘటనలకు చోటు లేదు

### - ఎస్సై రాఘవేంద్ర



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** మండలంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో నేడు ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయని దీంతో ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులను సిద్ధం చేశామని 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఐదు మంది కంటే ఎక్కువ మంది ఉండరాదని, ఒక పార్టీని కించపరిచే విధంగా మరో పార్టీ మాట్లాడడం, వివాదాలు సృష్టించుకోవడం, టపాకాయలు కాల్చడం, తదితర కార్యక్రమాలు చేయరాదన్నారు. విజయోత్సవ ర్యాలీ లు కూడా నిషేధం అని పేర్కొన్నారు .నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నాయకులు కూడా సహకరించాలని ఎస్సై తెలిపారు.

# సింహం, ముత్యపు పందిరిపై వేణుగోపాలుడి దర్శనం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నగరంలో వెలిసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో మేలు కొలిపి శుద్ధితోమాల కొలు వు పంచాంగ శ్రవణం అర్చన మొదటి గంట సర్వదర్శన. స్వామివారు సింహ వాహనంసమర్పణ, స్వామి వారు రారాజైన మృగ రాజు పై భక్తవత్సలుడైన వేణుగోపాల స్వామి ఉగ్ర నరసింహుడే అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారు ఆలయం చేరుకున్న వెంటనే దేవేరుల సమ్మేతుడైన స్వామి పాలు పెరుగు తేనె హరిద్రవం నారికెల జలం సుగంధద్ర ద్రవ్యాలతో స్థాపన తిరుమంజనం నిర్వహించారు. ఉభయ నాంచార్లసమేతుడైన స్వామివారికి ఊంజల సేవ సేద తీరారు, అన్నమాచార్య ప్రాజెక్టు వారిచే హరికథ నిర్వహించారు.

ముత్యపు పందిరి వాహనంపై

వేణుగోపాలుడు: వేణుగోపాల స్వామి శుక్రవారం రాత్రి స్వామి వారు సర్వాలంక భూషితుడైన స్వామి వారు ముత్యపు పందిరి వాహనంపై వాహనంపై అధిరోహించి తిరు వీధిలో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు స్వామివారు ముత్యపు పందిరి వాహనంపై రమణీయంగా సాగింది భజన కోలాహలంగా నిర్వహించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అనంతరం స్వామివారికి ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్థసారథి, సూపర్డెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ బాబు, షరాబు రమేష్ కుమార్, కంకణ భట్టాచార్యులు దాశరధి, గోపాలచార్యులు, తరుణ్, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

# 15 కిలోల గంజాయి పట్టివేత
# ఒకరి అరెస్టు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడివద్ద అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన చోటచేసుకుంది. శుక్ర వారం ఎస్‌.ఈబి సిఐ రమేష్ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఈబి సిఐ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన పాపన్న గంజాయిని చెన్నైకి తీసుకొని వెళ్తుండగా మార్గ మధ్యంలో గూడూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతుండగా సాధారణ తనిఖీల్లో భాగంగా అరెస్ట్ చేశామన్నారు. అతని వద్ద 15 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశామన్నారు. దీని విలువ సుమారు 75 వేల రూపాయలు ఉంటుందన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిది ద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది , మోసెస్, కిరణ్ సింగ్, ప్రసాద్, కృష్ణయ్య, గౌస్ బాషా, ఆనంద్ బాబు, రవితదితరులు పాల్గొన్నారు.






# పొగాకు నియంత్రణకు భాగస్వాములు కావాలి

## : డాక్టర్ యు శ్రీహరి పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మానవజీవనానికి పెనుముప్పుగా దాపురిస్తున్న ప్రాణాంతకరమైన పొగాకు ఉత్పత్తులను నియంత్రించి తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యు. శ్రీహరి పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పొగాకు అనర్థాలపై అవగాహన కల్పిస్తూ ఎస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం కులశేఖ ఆళ్వార్ మార్గం వద్ద 4కే రన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు శ్రీహరి విచ్చేసి ప్రసంగించారు. పొగాకు వినియోగంతో ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుంచి ఈ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. పొగాకు ఏరూపంలో తీసుకున్నా నష్టాలే అధికంగా ఉంటాయని, పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చేపిస్తుందన్నారు. ఊపిరితిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా క్రానిక్ అబ్జెక్టివ్ ఫల్మనరీ డిసీజ్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయని తెలిపారు. మొదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుందని, గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉందన్నారు. అంతేకాక పీల్చే వారికి కూడా ప్రమాదకరమేనని తెలిపారు. ఈ నేపథ్యంలో పొగాకు ఉత్పత్తుల అనర్థాల పట్ల పిల్లల్లో అవగాహన కల్పించి వారిని పొగాకు ఉత్పత్తుల దూరం చేయడంతో ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడుతుందని, ఆ దశగా అందరూ ప్రయత్నం చేయాలని కోరారు, ఎస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగంతో ప్రాణాంతకమైన వ్యాధులతో మనుషుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. మానవ జీవనంలో పెనుభూతంలా దాపురించి వారి ఆయుష్షును క్షీణింపజేసే పొగాకు పట్ల ప్రజలందరూ అప్పమత్తత అవసరమన్నారు. పొగాకు అనర్థాలు పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం రోజున 4కే రన్ చేపట్టడం జరుగుతోందన్నారు. పొగాకు అనర్థాల పట్ల ప్రజలు జాగ్రత్తతో వ్యవహరిస్తూ పొగాకు ఉత్పత్తులను నియంత్రించేందుకు దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్ డాక్టర్ శ్రీధర మునీ, ఫల్మోనాలజిస్ట్ డాక్ట్ ధరణీశ్వరరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించుకుందాం

- 11 గ్రామాలను సమస్యాత్మకంగా గుర్తించాం
- అల్లర్లకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- పుత్తూరు డిఎస్పీ శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

**పుత్తూరు/పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 4న నిర్వహించు సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని పుత్తూరు డిఎస్పీ శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ లో పిచ్చాటూరు, నాగలాపురం, కేవీబీ పురం, నారాయణ మనం, వడమాలపేట మండలాలకు చెందిన అఖిలపక్ష నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ తమ పరిధిలోని ఈ 5 మండలాలలో మొత్తం 11 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. ఈ సమస్యాత్మక గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాల్లో సైతం ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆర్మ్‌డ్ ఫోర్స్, మొబైల్ పార్టీ, స్థానిక పోలీసులతో ముందస్తు చర్యల్లో భాగంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శనివారం ఎగ్జిట్ పోల్స్ విడుదల నేపథ్యంలో రేపటి నుండి పోలీస్ శాఖ పలు ఆంక్షలు విధించిందన్నారు. ఇందులో భాగంగా పోలీసుల అనుమతి లేకుండా విజయోత్సవ సంబరాలు చేపట్టడం, ర్యాలీలు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం, అమ్మడం నిషేధమన్నారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో నేర ప్రవృత్తి కలిగిన వారిని ఇప్పటికే గుర్తించామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అలాంటి వారిని హౌస్ అరెస్ట్, పోలీస్ స్టేషన్‌కు తరలించడం వంటి ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. తమ మండలాల్లో, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారికి సహకరించాలని డిఎస్పి శ్రీనివాసరావు అఖిలపక్ష నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ సీఐ భాస్కర్ నాయక్, పిచ్చాటూరు నాగలా పురం ఎస్సైలు వెంకటేశ్వర్లు, ఓబయ్య, 5 మండలాలకు చెందిన అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# బోయకొండలో సంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రెండవ ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీబోయకొండ గంగమ్మ ఆలయంలో సంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వి.నాగరాజరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయంలో రాహుకాల అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ నాగరాజరెడ్డి మాట్లాడుతూ రాహుకాల అభిషేకాలు నిర్వహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. అదేవిధంగా బోయకొండ గంగమ్మ వారిని దర్శించుకోవడానికి ప్రతిరోజూ సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని, వారికి సులభంగా అమ్మవారి దర్శనం,మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



# బొర్రా సుబ్రహ్మణ్యంకు పరామర్శ

– మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు


సుబ్రహ్మణ్యం పరామర్శిస్తున్న గాలి మురళీనాయుడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కాసరం గ్రామపంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బొర్రా సుబ్రహ్మణ్యం ద్విచక్ర వాహనం మీద శ్రీకాళహస్తి నుండి కాసరం గ్రామంనకు వస్తూ ఉండగా చియ్యవరం వద్ద కుక్కలు దాడి చేయడంతో ద్విచక్ర వాహనం మీద నుంచి కింద పడి కాలు ఫ్రాక్చర్ అవడంతో తిరుపతి ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొంది స్వగ్రామంనకు తిరిగి వచ్చిన బొర్రా సుబ్రహ్మణ్యంను పరామర్శించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆశీస్సులతో త్వరగా కోలుకొని ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించాలని, తెలుగుదేశం పార్టీ విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు గాలి మురళీ నాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, మాజీ సర్పంచ్ శ్రీరామ్ చెంచయ్య, సీనియర్ నాయకులు రత్నయ్య నాయుడు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, బింగి బాలాజీ, మహేష్ నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు సాలి రాజా, చియ్యవరం గురవయ్య, బొర్రా గిరి, పరుచూరి వెంకటరమణ,దివ్య తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# నేడు వానరవనంలో హనుమాన్ జయంతి వేడుకలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** నెత్త కుప్పం పంచాయతీలోని వానర వనంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఏడు గంటలకు వివాద సుకుంద ద్రవ్యాలతో అభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. 7:30 గంటలకు వడలు, తమలపాకులతో పూజ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎనిమిది గంటల కు స్వామివారికి నైవేద్యం, కర్పూర హారతులు, 9 గంటలకు భజనలు కోలాట భజనలు ఉంటాయన్నారు. వచ్చిన భక్తులకు అల్పాహారం జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఏకవీర సేవ ఫౌండేషన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెూమియో ఫార్మసిస్ట్‌కు ఘనంగా వీడ్కోలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు ప్రభుత్వ హెూమియో వైద్యశాలలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఎం రాఘవరెడ్డిని ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఉదయం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ షరీన మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా ఆయన సేవలను కొనియాడారు. హెూమియో వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ నాన్సీగ్రేస్ తోపాటు వైద్యులు డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ లహరి, డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ గురవయ్య, పిఆర్టీయు నాయకులు మాధవయ్య, ప్రభాకర్ రెడ్డి బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

# విజయ్ శ్రీ గెలవాలంటూ పూజలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో సూళ్లురుపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బీజేపీ పార్టీ ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా బరిలో నిలిచిన డా.నెలవల విజయ్ శ్రీ అధ్యధిక మెజారిటీతో గెలవాలని మండలంలోని తెలుగు తమ్ముళ్లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, నాయకులు వట్టికుండల శేఖర్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు ఉన్నారు.

# తిరుమల రెండవ ఘాట్ రోడ్‌లో ప్రమాదం



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల రెండవ ఘాట్ రోడ్లో అదుపుతప్పి బోల్తా బడ్డ జీపు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల అదుపు తప్పిన జీపు. స్వల్ప గాయాలతో బయట పడ్డ భక్తులు. రెండవ ఘాట్ రోడ్ ఏడవ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది.

# 90 శాతం రాయితీతో విత్తనాలు ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి



రైతు సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఖరీఫ్–2024లో రైతుల డిమాండ్‌ను బట్టి వారికి అవసరమైన విత్తనాలను 90 శాతం రాయితీతో సరఫరా చేసేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శుక్రవారం ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నీరుగార్చాయని మండిపడ్డారు. 2023 ఖరీఫ్‌లో తీవ్ర వర్షాబావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీవ్రంగా నష్టపోయారనీ, వారిని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ సమాచారం మేరకు ఈ సారి జూన్ మాసంలోనే వర్షాలు సమృద్ధిగా పడే అవకాశాలు ఉండడంతో ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని కోరారు. పంట కాలువలు, వరవ కాలువలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి ఖరీఫ్ ఆయకట్టుకు నీరందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఖరీఫ్ పంటల యాజమాన్యం పై వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు సలహాలు, సూచనలు అందజేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కారణంగా రైతాంగం నష్టపోకుండా వాటిని సరఫరా చేస్తున్న ప్రైవేటు ఫెర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక దాడులు చేసి నకిలీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత, నాయకులు రంగయ్య, బాల గురవయ్య, ముని శంకర్, శంకరయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్కం అధికారుల సేవలు అమూల్యం




**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ చీఫ్ జనరల్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదవీ విరమణ చేస్తున్న డి. వెంకటాచలపతి, కే.గురవయ్య, పివి లక్ష్మీప్రసాద్ ల సేవలు అమూల్యమైనవని ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో శుక్రవారం పదవీ విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. అంతకుముందు పదవీ విరమణ పొందుతున్న అధికారులకు రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపికలను బహుకరించి దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం జరిగిన పదవీ విరమణ సన్మాన సభలో సిఎండి కె.సంతోష రావు, పూర్వ సిఎండి పి. గోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హెూదాల్లో వారు వినియోగదారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ డి. వెంకటాచలపతి, కే. గురవయ్య, పివి లక్ష్మీప్రసాద్ లు వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించారని తెలిపారు. వారి శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన అధికారులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హెూదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద్ రెడ్డి, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్‌ఏసి) వై. లక్ష్మీ నరసయ్య, ఫైనాన్షియల్ కన్సల్టెంట్ వి ఎన్ బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వర కుమార్, పి. అయూబ్ ఖాన్, కె.ఆర్.ఎస్. ధర్మ జ్ఞాని, కె. ఆది శేషయ్య, పీహెచ్ జానకిరామ్, ఓఎస్ డి శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, శోభా వాలెంటీనా, మురళి, సురేంద్ర రావు, గోపాల కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాసులు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, విజయన్, రమణ, సురేంద్ర, ఉమాపతి పాల్గొన్నారు.



# తిరుపతి గంగమ్మ మహత్యం పుస్తకావిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రంగస్థలి పత్రాకా ఎడిటర్ కేఎన్. రాజా రూపొందించిన 11వ శతాబ్దం నాటి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ మహిత్యాలతో కూడిన పుస్తక సంచికను భాలమేధావి, అష్టావధాని భరత్ శర్మచే శుక్రవారం ఆవిష్కరించారు. ఈ పుస్తక సంచికను తెలుగు పండిట్ విద్వాన్ కస్పాపద్మనాభన్ కు అంకితమిచ్చారు. అనంతరం ఆవిష్కర్త బాలమేధావి భరత్ శర్మ, విద్యాన్ కస్పాపద్మనాభన్ ను రంగస్థలి ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి, జిల్లా కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు మునిరత్నం, శంకరయ్య, మునికృష్ణయ్య యాదవ్, సుబ్రమణ్యంరెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, ఆమూరి సుబ్రమణ్యం, కళాకారులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో
# పచ్చిరొట్ట విత్తనాలు



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని 17 రైతు భరోసా కేంద్రాలకు 310 క్వింటాళ్ల జీలగ, 156 క్వింటాళ్ల పిల్లి పెసర 60 క్వింటాళ్ల జనుములు వచ్చి ఉన్నాయని, కావలసిన రైతులు పట్టదార్ పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు తో బయోమెట్రిక్ ద్వారా మీ రైతు భరోసా కేంద్రాలలో ఈ పచ్చి రొట్ట విత్తనాలను పొందవచ్చునని గూడూరు మండల వ్యవసాయ అధికారి వి.రమేష్ ప్రకటనలో తెలిపారు. అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ 50 శాతం రాయితీపై ఈ విత్తనాలను సరఫరా చేస్తుందని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పవన్ కళ్యాణ్, చంద్రబాబు, ఉమ్మడి ఎమ్మెల్యే థామస్ గెలుపొందాలి

### - సబ్దర్ వలి బాబా దర్గాలో ప్రేత్యేక ప్రార్థనలు

31సీటీఆర్02




**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ థామస్ మెజార్టీతో గెలుపొందాలని, నూతన ప్రభుత్వ ఏర్పడాలని జనసేన పార్టీ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు సర్దార్ వల్లభాయ్ బాబా దర్గాలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ యుగంధర్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు మహేందర్,సూర్య నరసింహులు, ప్రధాన కార్యదర్శి మనోహర్, జనసేన నాయకులు శేఖర్ రెడ్డి, ఉదయ్.గంగాధర నెల్లూరు నియోజక వర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు నౌషాద్, చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సందాని, కార్వేటినగరం మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు సాబిర్,ఉపాధ్యక్షులు జిలానీ బాషా,మండల మైనారిటీ సెల్ కమిటీ సభ్యులు యాకూబ్ బాషా, ఫయాజ్, తాజు,పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

**ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు**



నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయం లో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజ లు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ సీఎం కావాలని వేనాడు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

### - షేక్ అబ్దుల్ రెహమాన్



**చిట్టమూరు మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి అధినేత జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావాలని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేనాడు దర్గాలో శుక్రవారం తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు.కుటుంబ సమేతంగా పవిత్ర,ప్రసిద్ధిగాంచిన వేనాడు దర్గాలో వైయస్సార్సీపి ప్రభుత్వం ఏర్పాటు కావాలని,రెండవ సారి జగన్మోహన్ రెడ్డిని సీఎంగా ఆశీర్వదించాలని ప్రార్థనలు నిర్వహించామన్నారు.అదేవిధంగా గూడూరు,సూళ్లూరుపేట వైఎస్ఆర్సిపీ అభ్యర్థులు మేరుగ మురళీధర్,కిలివేటి సంజీవయ్య,తిరుపతి ఎంపీగా మద్దెల గురుమూర్తి లను అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించాలని కూడా ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు.పేదలు,అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమన్న ఆయన రానున్నది వైఎస్ఆర్సిపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు షేక్ కరీమున్నీసా,షేక్ సోనియా,షేక్ రఖిలా,షేక్ రహియా,షేక్ తాఫిక్ లు ఉన్నారు.

## సేవ్ ఆక్సిజన్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పేడు మండలం కొత్త కాల్వ నుంచి పాపానాయుడుపేటకు నూతనంగా నిర్మించబడ్డ రోడ్డుకి ఇరువైపులా చెట్లను నాటించడం జరిగింది. సంస్థ వ్యవస్థాపకులు కేశవులు మాట్లాడుతూ, "సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ సంస్థ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు 6000 వేల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అలాగే రెండువేల చెట్లను నాటి వాటిని సంరక్షించడం జరుగుతున్నది. ఫౌండేషన్ ప్రారంభించినప్పటి నుంచి ప్రకృతిని పెంపొందించడానికి కృషి చేస్తున్న మన సంస్థ లోని ప్రతి ఒక్క సభ్యునికి నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే రానున్న రోజుల్లో సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ తరఫున సమిష్టిగా కృషిచేసి వేల మొక్కలకు ప్రాణం పోసి భావితరాలకు ప్రకృతిని కానుకగా ఇస్తాము" అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామనాథరెడ్డి , లోకేష్, సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ సభ్యులు, నరేంద్ర, మౌళి, రాజు, చాన్ భాష,మణి, వినయ్ పాల్గొన్నారు.

# నేటి నుండి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ

### - మున్సిపల్ కమిషనర్ ఎం రమేష్ బాబు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఒకటవ తేదీ నుండి శ్రీకాళహస్తి పట్టణంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనర్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెలల పింఛన్ డబ్బును ఈసారి లబ్ధిదారులకు నేరుగా నగదు రూపంలో కాకుండా డీబీటీ విధానంలో వారి బ్యాంకు ఖాతాలో ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ ఏఈపీఎస్ విధానంలో లబ్ధిదారుల ఆధార్ నంబరు అనుసంధానమై ఉన్న బ్యాంకు ఖాతాలో నేరుగా పింఛను డబ్బు జమ చేసామన్నారు, బ్యాంకులో పింఛన్ అబ్ధిదారులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పింఛన్ డబ్బులను అందజేయాలని బ్యాంకు అధికారులకు తెలియజేశామన్నారు, రేపటి నుంచి ఐదవ తేదీ వరకు విభిన్న దివ్యాంగ లబ్ధిదారులు, తీవ్రమైన అనారోగ్య కారణాలతో పింఛన్లుపొందుతున్న వారు, మంచం లేదా వీల్చైర్కు పరిమితమైన వారు, సైనిక సంక్షేమ పింఛన్లు పొందుతున్న యుద్ధవీరులవృద్ధ వితంతువులకు మాత్రం గత నెలలో మాదిరిగానే గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులు ఇంటి వద్దకే వచ్చి పింఛనుడబ్బు ఇస్తామన్నారు ఎవరు ఎండలలో సచివాలయాలకు వచ్చి ఇబ్బందులు పడవద్దు అన్నారు , లబ్ధిదారులకు ఇంటి వద్దకే పింఛన్ డబ్బులను లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది అందజేస్తామని పింఛన్ డబ్బులను వారి ఇంటి వద్దకే తీసుకోవాల్సిందిగా ఆయన లబ్ధిదారులను ఆయన కోరారు.

# డిజిటల్ ముసుగులో సిబ్బంది చేతివాటం!

### - లబోదిబో అంటున్న మందు ప్రియులు

**గూడూరు, మేజర్‌న్యూస్ :** మద్యం విక్రయాల్లో మార్పులు తీసుకు వస్తున్నా సిబ్బంది చేతివాటంతో మందు ప్రియులు లబోదిబో అంటున్నారు. ఇప్పటి వరకు మద్యం విక్రయాల్లో డిజిటల్ పేమెంట్ల వ్యవహారం అధికార ప్రతిపక్షాల నడుమ పెద్ద ఎత్తున విమర్శలు ప్రతి విమర్శలు చేటు చేసుకుంటూ వచ్చాయి.

అయితే ఎట్టకేలకు ఇటీవల ప్రభుత్వం డిజటల్ లావాదేవీలకు అనుమతిచ్చింది. డిజిటల్ లావాదేవీలకు అను మతి ఇవ్వడంలో కూడ అధికారులు గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాం తాలను దృష్టిలో ఉంచుకుని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకుండా కర్ర విరగకుండా పాము చావని విధంగి ఇచ్చిన ఆదేశాలు విక్రయాలు చేస్తున్న వారికి అనుకూలంగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ లావాదేవీలకు అనుమతిచ్చిన అధికారులు నగదు, పేటిఎం లావా దేవీలకు అనువుగా ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉండగా షాపు తీసిన మొదట కొన్ని గంటలు డిజిటల్ లావాదేవీలు మాత్రమే అన్నట్లు సేల్సపర్సన్‌లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీనిపై మందు ప్రియులు ఏమైనా జగడమాడినా వారిపై దౌర్జన్యం చేస్తూ ఎవ్వరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నట్లు తెల్సింది. దీంతో ఆ అవకాశం నిరుపేదలు, కూలీలు మద్యం కోసం అక్కడే తాచ్చాడుతున్న సెల్‌ఫోన్ వారిని అడిగితే క్వార్టరన్‌కు అదనంగా మరో ఇరవై నుంచి ఇరవై ఐదు రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెల్సింది. మద్యం షాపులోని సిబబ్ంది– వీళ్లు కుమ్మక్కై ఈ వ్యవహారం నడుపుతున్నట్లు తెల్సింది. ఒక ఫోన్ నుంచి ఒక లావాదేవీ మాత్రమే అంటూ పేరుకు నిబంధన పెట్టినా వీరివురు కుమ్మక్కుతో ఎన్నిసార్లైనా ఇస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. అయితే దీనిపై అబ్కారీ శాఖ సిబ్బంది మాత్రం మరో రకంగా చెపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నగదు లావాదేవీలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిజిటల్ లావాదేవీలు కూడ చేయాలని పేర్కొంటున్నారు. ఈనెల మూడవ తేదిన పూర్తి డిజిటల్ లావాదేవీలు మాత్రమే అనుమతి ఉన్నట్లు పేర్కొనడం విశేషం. ఇప్పటికే మద్యం షాపుల్లో సిబ్బంది చేతివాటంతో షాపులో విక్రయాలు కన్నాబెల్ట్ షాపుల్లో విక్రయాలకు ఎక్కువగా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సిబ్బంది అక్రమాలపై సెబ్ అధికారులు చర్యలు తీసుకోవల్సి ఉంది.

## పోగాకుతో ఆరోగ్యానికి ముప్పు



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గూడూరు ఏరియా ఆసుపత్రి నందు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమములో పొగాకు వాడకం వలన కలిగే సమస్యల పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సుపర్ని డెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ పొగాకుతో ఆరోగ్యానికి ముప్పు అని పేర్కొన్నారు. పొగాకు వినియోగించడం వలన క్యాన్సర్ లాంటి ప్రమాద కర వ్యాధుల భరిన పడి ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారు అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, శ్వాసకోశ వ్యాధులు, కేన్సర్ బారిన పడకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమాలో వైద్యులు మధుసూధన్, ప్రియాంక, లలిత, మోహన, గౌరి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

### చెన్నై అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో

## వైద్య శిబిరం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు లోని సుభాషిని హాస్పిటల్ నందు జూన్ 2వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు చెన్నై అపోలో హాస్పిటల్ వారిచే వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అపోలో హాస్పిటల్ పిఆర్ఓ కంరుద్దీన్ పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోలో మెయిన్ హాస్పిటల్ కన్సల్టెన్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాధా ప్రియా యలమంచిచే వైద్యం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం నందు చాతి నొప్పి, ఒత్తిడి,మధుమేహం, శ్వాస ఆడకపోవట, అధిక కొలెస్ట్రాల్, విచ్చల మైన జీవనశైలి, అధిక రక్తపోటు, గుండెపోటు సమస్యలుతో బాధపడే రోగులకు చికిత్స నిర్వహిస్తారు అన్నారు. మరిన్ని వివరాలకు 9885415915, 9177911066, 9105050505 నంబర్లకు సంప్రదించాలని పి ఆర్ ఓ కంరుద్దీన్ తెలిపారు.

### కేకేసి కళాశాలలో

## నర్సింగ్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరులోని కేకేసి నర్సింగ్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం, మొదటి సంవత్సరం విద్యార్థులకు లాంప్ లైటింగ్ సర్మని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రెడ్డమ్మ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నర్సుల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం కళాశాల చైర్మన్ కుప్పయ్య శెట్టి, వైస్ చైర్మన్ నరసింహారావులు మాట్లాడుతూ వైద్యుల చికిత్స తర్వాత స్వస్థత చేకూర్చడం నర్సుల సేవల మీద ఆధారపడి ఉంటుందన్నారు. నక్సల సేవా భావంతో పనిచేసే సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యు. ఝాన్సీ రాణి, డాక్టర్ శర్వనన్, డాక్టర్ మహేష్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సలహాదారులు దామోదరం పాల్గొన్నారు.



# చైతన్యంతోనే పొగాకు నిర్మూలణ సాధ్యం

## స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ.కుమార్


మాట్లాడుతున్న స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ.కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విచ్చలవిడిగా పొగాకు వినియోగంతో వ్యాధులు సంభవిస్తున్నాయని, ప్రజల్లో చైతన్యంతోనే పొగకు నిర్మూలన సాధ్యమని సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి.కుమార్ తెలియజేశారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం స్విమ్స్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ అల్లాడి మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓపిడి బ్లాక్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ డైరెక్టర్, డాక్టర్ ఆర్ వి కుమార్ విచ్చేసి ప్రసంగించారు. ప్రపంచంలో ఆర్థికంగా బలమైన పొగాకువ్యాపారమని, మనిషి జీవితంలో ఈ పొగాకు వాడకం మొదటి ఫ్యాషన్‌తో మొదలయ్యి, తరువాత వదలలేని మానసిక స్థితికి వచ్చి మానసికంగా కృంగిపోయి దీనికి బలౌతున్నారని పేర్కొన్నారు. దీని పర్యవసానంగా ఊపరితిత్తులు పాడై పోవడం గుండె జబ్బులు, పక్షవాతం, రక్త ప్రసరణం ఆగి పోవడం, క్యాన్సర్ వస్తాయని, అదేవిధంగా శరీరంలోని ఇతర భాగాలకు సోకి చనిపోయే ప్రమాదం వుందని, అందువల్ల పొగాకు వాడకానికి దూరంగా వుండాలని తెలిపారు. స్విమ్స్ డీన్ మెడిసిన్ విభా గాధిపతి డా.అల్లాడి మోహన్ మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పొగాకు వినియోగం వల్ల జరిగే నష్టాలపై మెడిసిన్ విభాగపు వైద్యులతో చర్చాగోష్టి చేపట్టారు. డా.హరికృష్ణ, పొగాకు వాడకం, విధానాల గురించి, డా.చంద్రశేఖర్ పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి, డా.సమీరజ ఈ సంవ త్సరం పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం గురించి, డా.భార్గవ్ పొగాకు వాడకం నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి, డా.మనోలాస్య మోసపూరితమైన ప్రకటనల ద్వారా పొగాకు పరిశ్రమ ఎలా పొగాకు వాడకం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నది అన్న అంశం గురించి సోదాహరణంగా వివరిం చారు. సైకియాట్రి విభాగం సహాయక ఆచార్యులు డా.గణేష్ మాట్లాడుతూ పొగాకు వాడకానికి బానిసైన చాలా మంది రోగులు నిత్యం మా దగ్గరకి వస్తుంటారు. వారి మానసిక పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుంటుందని, ఈ వ్యసనానికి ఎంత దూరంగా వుంటే అంత ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. పొగాకు వినియోగం దాని ఉత్పత్తికి సంబంధించిన ప్రమాదాల గురించి కుటుంబం, సమాజం పర్యావరణంపై దాని దుష్ప్రభావం గురించి అవగాహన కల్పించేందుకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పేషంట్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడిసిన్ విభాగం వైద్యులు నర్సింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రభావతి అసిస్టెంట్ డైరెక్టర్ పిఆర్‌వి.రాజశేఖర్, ఎంఎస్‌డబ్ల్యూ ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా టీటీడీ ఈవో ధర్మారెడ్డి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించారు. అంతకు ముందు ఆలయం వద్దకు వచ్చిన హెూం మంత్రి అమిత్ షాకు మహా ద్వారం వద్ద టీటీడీ ఈవో ధర్మారెడ్డి, ఆలయం ప్రధాన అర్చకులు ఘనస్వాగతం పలికారు. శ్రీవారి ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా పైన కూడా ఆంక్షలు విధించారు. ఆలయం పరిసర ప్రాంతాల్లో ఎవరిని అనుమతించకుండా భద్రత కట్టుదిట్టం చేశారు. ఇక గురువారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయన రాత్రి తిరుమలలోని వకుళామాత అతిథి భవనంలో బస చేశారు.



# శ్రీవారి సేవలో సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో ప్రముఖ సినీ దర్శకుడు ఒడెల శ్రీకాంత్, ప్రముఖ సినీ కథానాయకి డింపుల్ హయాతిలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.





# ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.5 కోట్ల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కు చెందిన అక్షత్ గ్రీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున వివేక్ కైలాస్, విక్రమ్ కైలాస్, కుటుంబ సభ్యులు టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1.5 కోట్ల విరాళంగా ఇచ్చారు. దాతలు డీడీని శుక్రవారం తిరుమలలోని ఈవో బంగ్లాలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డికి అందజేశారు.



# టాస్క్ ఫోర్స్ సమీపంలో అగ్ని ప్రమాదం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎర్ర చందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎఎస్టీఎఫ్) కార్యాలయం వెనుకవైపు ఉన్న అటవీ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం 5.30 గంటల సమయంలో అక్మస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అక్కడి చెట్లు కాలిపోసాగాయి. దీంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్సు సిబ్బంది ఎస్పీ శ్రీనివాస్‌కు సమాచారం అందజేశారు. ఆయన ఆదేశాలతో వెంటనే ఫైర్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అక్కడ ఉన్న టాస్క్ ఫోర్సు సిబ్బంది మంటలను అదుపు చేస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పారు. దీంతో ఆస్తి, ప్రాణ నష్టాలు జరగలేదని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. అకస్మాత్తుగా మంటలు చెలరేగడానికి కారణాలపై విచారణ చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ మంటలకు బాధ్యులయి ఉండవచ్చునని భావిస్తున్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
నేటి దినపత్రిక సూర్యలో జర్నలిజంలో ఆసక్తి కలవారు తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి నాయుడుపేట, దొరవారి సత్రం, సూళ్లూరుపేట, ఓజిలి. వెంకటగిరి నియోజకవర్గం నుండి బాలాయపల్లికి ఇంచార్జ్‌లు కావలెను. మరిన్ని వివరాల కొరకు కింద కనబరచిన వారిని సంప్రదించగలరు.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## గాడ్ గ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రెండవపట్టణ పరిధిలోని అడివయ్యకాలనీలో గల గాడ్ గ్రేస్ సొసైటీ వృద్ధాశ్రమంలో శుక్రవారం శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని అలవరచుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రవీంద్ర బాబు, ఆశ్రమ నిర్వాహకులు భాషాజాన్ పాల్ , తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి వారి గురువారెడ్డికి ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం రెడ్డి వారి గురువారెడ్డి ఇటీవల రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా వారి స్వగృహంలో ఏర్పేడు మండలం మునగల పాలెం గ్రామంకు చెందిన ఎక్స్ డిసిసి బి చైర్మన్ పి మోహన్ రావు ఎక్స్ సర్పంచ్ ఏ వేణుగోపాల్ నాయుడు. పార్టీ బీసీ నాయకులు వెంకట మునిరెడ్డి తదితరుల కలిసి శాలువా పూలమాలతో సత్కరించి ఆశీస్సులు అందజేశారు.



రెడ్డి వారి గురువారెడ్డిని సన్మానిస్తున్న పీ మోహన్ నాయుడు

## పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు పశువుల ఆసుపత్రిలో శుక్రవారం రూరల్ లైవ్ స్టాక్ దుగరాజపట్నం యూనిట్ ఆఫీసర్ ఎస్ నిర్మల కుమారి పదవి విరమణ సన్మానం జరిగింది. ఈ సన్మానం కార్యక్రమంలో వాకాడు పశు వైద్య శాల ఏ డి రమణయ్య,డాక్టర్ కృష్ణా రావు,డాక్టర్ శ్రీహరి, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పదవీ విరమణ

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసన్ రెడ్డి పదవి విరమణ చెందారు శుక్రవారం నిర్వహించిన పదవి విరమణ సన్మాన సభకు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్ర బోధనలో 32 సంవత్సరాల అనుభవం, ప్రిన్సిపాల్ గా రెండు సంవత్సరాల అనుభవంతో ఎన్నో వేల మంది విద్యార్థులు విద్యార్థుల జీవితంలో వెలుగు నిచ్చిన ధన్యజావి శ్రీనివాసులు రెడ్డి అని అన్నారు. తిరుపతి తిరుమల దేవస్థానముల విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ గా స్వల్ప కాలంలోనే కళాశాలకు శ్రీనివాసులు రెడ్డి విశేష సేవలు అందించారని, మంచి ఆరోగ్యంతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సభలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, ఆధ్యాపకులు, కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కోటేశ్వరయ్య, వివీరయ్య, వసంత్ కుమార్, జే. కోటేశ్వరరావు, నరసింహులు, కృష్ణయ్య, సుజన, శ్రీదేవి, అధ్యాపకులు, జూనియర్ లెక్చరర్లు, రాష్ట్ర సంఘ అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.



పదవీ విరమణ చెందిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం



పదవీ విరమణ చెందిన తాతిరెడ్డి ఇరుగమరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**పదవీ విరమణ చెందిన తాతిరెడ్డి ఇరగమ రెడ్డికి ఘన సన్మానం**

పుత్తూరు ఆర్టిసి డిపో నందు కండక్టర్ గా 26 సంవత్సరాలు పనిచేసి ,మే 31వ తేదీ పదవీ విరమణ పొందిన తాతిరెడ్డి ఇరగమ రెడ్డిని పుత్తూరు మండల విద్యాశాఖ అధికారులు తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ మంగమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇతను విధి నిర్వహణలో నిజాయితీగా పని చేశారని కొనియాడారు. మిస్ ఇండియా ఐకాన్ దివ-2023 విన్నర్ సి భావన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉద్యోగములో చేరకముందు గ్రామీణ ప్రాంతమైన తన సొంత ఊరు బ్రాహ్మణపల్లి నందు పలువురు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతో పాటు పలువురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో విశేషమైన కృషి చేశారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డిపో అసిస్టెంట్ మేనేజర్ మంగమ్మ, రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య ,రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్జునయ్య, రీజినల్ ప్రెసిడెంట్ జీవి ముని రీజనల్ సెక్రటరీ నరసింహులు, పెనగలూరు ఎంఈఓ -1 ,ఎం గిరివరదయ్య, కేశవులు రెడ్డి డిగ్రీ కాలేజ్ లెక్చరర్ టి. నిర్మల స్కూల్ అసిస్టెంట్ ,పుత్తూరు ఆర్టీసీ డిపో నందు పనిచేస్తున్న కండక్టర్లు డ్రైవర్లు సిబ్బంది హాజరై టి ఇరగమరెడ్డి ని ఘనంగా సన్మానించారు.

# పదవీ విరమణ అభినందన సభ

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** రెవెన్యూ డివిజినల్ అధికారి వారి కార్యాలయం, తిరుపతి నందు ఆరణి ప్రసన్న కుమార్ డివిజినల్ పరిపాలన అధికారిగా పనిచేయు 31 న పదవీ విరమణ చేశారు . ఆరణి ప్రసన్న కుమార్ అభినందన సభ రెవెన్యూ డివిజినల్ అధికారి వారి కార్యాలయం, తిరుపతి లో జరిగనది. ఈ అభినందన సభ నిషాంత్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి, తిరుపతి వారి అధ్యక్షతన జరిగినది. సదరు అభినందన కార్యక్రమం లో ఆర్.డి.ఒ., తిరుపతి వారు ప్రసంగిస్తూ సదరు ఆరణి ప్రసన్న కుమార్, డివిజినల్ పరిపాలన అధికారి వారు 1983 జనవరి 18 న జూనియర్ సహాయకులుగా రెవెన్యూ శాఖ నందు చేరి వివధ పదోన్నతుల మేరకు ప్రస్తుతం డివిజినల్ పరిపాలన అధికారిగా పనిచేస్తూ మే 31 2024 న పదవీ విరమణ చేశారు. వారు రెవెన్యూ శాఖకు 41 సంవత్సరముల పాటు ఉత్తమ సేవలు అందించి యున్నారని తెలియజేసినారు. సదరు తాత్కలిక డివిజనల్ పరిపాలన అధికారిగా పదివి భాధ్యతలను యం. శివకుమార్, డిప్యూటీ తహాశీల్దారు వారి అప్పగించినారు. పై కార్యక్రమంనకు యం. మరూతి, తహాశీల్దారు, చంద్రగిరి, జి.నాగరాజు, తహాశీల్దారు, చిన్నగొట్టిగల్లు, బాల కిషన్, తహాశీల్దారు, యర్రవారిపాళ్యం, రాజ సింహా నరేంద్ర తహాశీల్దారు వడమాల పేట, యస్. మహబుబ్ చాంద్, తహాశీల్దారు, తిరుపతి గ్రామీణ, ఉషారాణి, తహాశీల్దారు, రామచంద్రపురం, వాణిశ్రీ తహాశీల్దారు, పాకాల మండలం యం. శివకుమార్, డిప్యూటీ తహాశీల్దారు లావణ్య, డిప్యూటీ తహాశీల్దారు, ఇతర రెవెన్యూ డివిజినల్ అధికారి వారి కార్యాలయం, తిరుపతి వారి సిబ్బంది, రెవ్యెన్యూ అసోస్టేషన్ తిరుపతి తరపున శ్రీ అశోక్ డిప్యూటీ తహాశీల్దారు, డివిజను అధ్యక్షులు, శ్యామ్ ప్రసాద్, డిప్యూటీ తహాశీల్దారు జీవన్ కుమార్, డిప్యూటీ తహాశీల్దారు కోశాధికారి, తహాశీల్దారు, ఉప అధ్యక్షులు, కార్యాలయం, నాగలాపురం మండలం వారి సిబ్బంది, తిరుపతి డివిజనల్ నందలి తొమ్మిది మండల తహాశీల్దారు వారి కార్యలయముల సిబ్బంది పాల్గొన్నారు.



# ఛేధిస్తారా? వదిలేస్తారా?

**-పోలీసులకు సవాల్‌గా లోన్ ఆప్‌లు**

చౌడేపల్లి, మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా, చౌడేపల్లికి చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్తకు లోన్ ఆప్ వేధింపులు తప్పలేదు. ఆయన సైబర్ క్రైం కు ఆన్ లైన్లో పిర్యాదు చేయడం జరిగింది. ఐతే అందులో కొన్ని పాకిస్తాన్ కు చెందిన నెంబర్లు కాగా కొన్ని మన భారత దేశానికి చెందిన నెంబర్లు. ఇలాంటి ఫోన్ ఆప్ వేధింపుల వలన చాలా మంది ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. దీనికి పోలీసులు పేక్షక పాత్ర పోషిస్తున్నారే తప్ప ఏమి చేయడం లేదు. ఈ మధ్య కాలంలో తూర్పు గోదావరి జిల్లా లో లోన్ ఆప్ వేధింపుల వల్ల ఒక ఇంజనీరింగ్ విద్యార్థి చనిపోయాడని ఆపరేషన్ లోన్ ఆప్ చేసిన పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. అదేపని మిగతా పోలీసులు ఎందుకు చేయడం లేదు. లోన్ ఆప్ ల వలన ఇలా ప్రజలు మోసపోవాల్సిందేనా? లోన్ ఆప్ వేధింపులకు వాట్సప్ కాల్ వస్తుంది, లేదా మామూలు కాల్ వస్తుంది. ఏయే నెంబర్లనుండి ఐతే ఫోన్లు వస్తున్నాయో వాటిని లైవ్ లోకేషన్ ట్రేస్ చేయండి. ఎందుకు పట్టుకోబడదో చూద్దాం, కొన్ని నెంబర్లు ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, నోయిడా, డిల్లీ తదితర ప్రాంతాల నుండి వస్తున్నాయి. ఎందుకు వీటిని ట్రేస్ చేయకూడదు. సైబర్ క్రైం లో పిర్యాదు చేస్తే వాళ్ళుకూడా నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారు. ఎందుకు? అంటే ఈ లోన్ తెలిసో, తెలియకనో లోన్ తీసుకున్నారు. కాబట్టి వెంటనే చిత్తూరు జిల్లా పోలీసులు ఈ కింద ఇవ్వబడిన నెంబర్లను ట్రేస్ చేయండి. 0674 676 7248, 0607 795 6381, 0124 656 9500 0935 541 2427 ఇవి మన భారతీయ నెంబర్లు కావా వీటిని ట్రేస్ చేయండి. ఒక్కడిని పట్టుకుంటే మిగతా వారు దొరుకుతారు కదా? వీళ్ళు ఫోటో మార్ఫింగ్ తో పురుషుల ఫోటోలు, మహిళల ఫోటోలు మార్ఫింగ్ చేసి అందరికి పంపుతున్నారు. వాళ్ళు మటుకు అందరికి న్యూడ్ ఫోటోలు పంపడం ప్రారంబించారు. అందులో ఒక్కడి ఫోటో, అడ్రస్ లు లభించాయి. వాడ్ని గనుక పట్టుకుంటే అందరు దొరుకుతారు. ఏదిఏమైనా పోలీసులకు ఈ సమస్య పెను సవాలే.

